# విశద

visada

పిల్లా కుమారస్వామి



# VISADA

Literary Reviews

***Pilla Kumara Swamy***


| | |
|---|---|
| First Edition | : 29-10-2019 |
| Cower Design | : Giridhar, Vijayawada |
| For Copies | : All Leading Centres<br>Pilla Lakshmidevi,<br>D.No. 1-1135-71-A-11-6,<br>Near Panchayati Office,<br>Adapala Street, Kadiri.<br>Cell: 9490122229,<br>email: krpvijay@gmail.com |
| e-book | : www.kinege.com |
| Printed at | : Himalaya Graphics,<br>Hyderabad. |
| Price | : Rs. 120/- |

## వ్యాస క్రమం


1. ఒక స్వప్న చేలాంచల కవిత్వం - 13

2. తడారిన సీమగొంతుకల స్వరం సీమ వుద్యమం - 16

3. రాయలసీమ వ్యధార్థ జీవన యథార్థ చిత్రం పెన్నేటిపాట... - 22

4. పల్లె పచ్చదనం కోసం ఆరాటపడిన మన్నేమాతరం - 26

5. కత్తుల వంతెనపై యుద్ధం సాగిస్తున్న మనిషి - 30

6. నిద్రపోతున్న ప్రపంచాన్ని తట్టిలేపే జగ్‌నేకే రాత్ - 35

7. జీవన ప్రవాహాన్ని దృశ్యీకరించిన కవిత్వం - 41

8. బాధాతప్త హృదయాల విషాద గీతిక 'అవేద' - 47

9. తొణికిన స్వప్నం కాదు సుందరయ్య ఆశయం - 52

10. వసంత గీతాలాపన - 60

11. రచయిత అంతరంగంపై ఎక్స్‌రే "దరి-దాపు" - 63

12. వర్తమాన బతుకులాటలో ఎగిసి పడిన బతుకుబంతి - 71

13. వాస్తవిక జీవిత చిత్రణ 'సినిమా వైరాగ్యం' - 77

14. అంటరాని యాసను ధిక్కారస్వరంగా మార్చిన కటికపూలు - 80

15. ఆధునిక భావాలు వెల్లివిరుస్తున్న కథాసంపుటి కోయిలచెట్టు - 85

16. చైతన్యాన్ని రగిలించే 'నల్ల చేప పిల్ల కథ' - 90

17.ప్రగతిశీల వ్యక్తిత్వమున్న వేమన "మన వేమన" - 94

18. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆదివాసీల భిన్న సంస్కృతులు - 104

19. అనంత కథల్లో శ్రామిక కార్మిక జీవితం - 111

20. మరో ప్రపంచాన్ని సాధించటానికి అడుగులేస్తున్న వేదభూమి - 120

21. తెలుగు సాహిత్య విమర్శకు కొత్త కోణం 'విమర్శిని' - 128

22. సాహితీ విమర్శకులకు ఒక కరదీపిక 'మమనార్ట్' - 134

23. నేల నవ్వింది - ఫక్కున నవ్వుతూనే ఉంది - 138

24. కొత్త భావాల్ని ప్రసరిస్తున్న 'వారధి' - 144

25. మన ఆలోచనల ప్రతిబింబమే మన వ్యక్తిత్వం - 147

రచయిత పరిచయం

## ఒక స్వప్న చేలాంచల కవిత్వం

ఆకుపచ్చని కలల్ని, సోయగాలు పలికే నవయవ్వన కవితాలతల్ని, జ్ఞాపకాల తుఫానుల్ని, పల్లె సొబగున్ని దర్శించాలంటే **జి. వెంకటకృష్ణ** రాసిన కొన్ని రంగులు ఒక పద్యాన్ని చదవాల్సిందే.

కవికీ సమాజానికీ జరిగే అంతర్ బహిర్ యుద్ధారావమే కవిత్వమన్నాడు చలం. దాన్ని వెంకటకృష్ణ తన 'కవన'లో ఇలా చెపుతాడు. లోపలిమెలిక / బాహ్యంగా సాగుతుంది / బయట విస్ఫోటనం / లోపల లావాలా మెలికలు తిరుగుతుంది.

'కవిత్వం జవజవలాడాలి. జలజలా ప్రవహించే ఉత్తేజమై ముందు కురావాలి. భావం పాతదైనా తనదైన శిల్పంతో కొత్త ముద్రలు వేయాలి. కవిత్వం కావాలి కవిత్వం. అక్షరం నిండా జలజల లాడిపోయే కవిత్వం కావాలి. కవిత్వం...' అంటూ త్రిపురనేని శ్రీనివాస్ ఒక హెచ్చరిక చేస్తాడు. అందుకేనేమో వెంకటకృష్ణ మనుషుల్ని చిగురించే కాలం కోసం 'కవితలో" మట్టిలో కలసిన/ ప్రతి ప్రతిఘటనా/ ఒక చెట్టై/ మట్టిమిగిలిన /ప్రతి చోటా మొలకెత్తి/అలా చివరి మనుషుల్ని చిగురిస్తుంది' అంటూ మనుషులు పోరాటాల్లో ప్రభవిస్తారని చెపుతున్నాడు.

కవి కవిత్వాన్ని ఎలా ఆవిష్కరిస్తాడో 'కవి–తీవ్రధ్వని/ కొన్ని రంగులూ – ఒక పద్యం / కవన / కవిత్వం' కవితల్లో వెంకటకృష్ణ సరికొత్తగా మనకు సాక్షాత్కారం చేస్తాడు.

'ఒకడుగువేసి / బాటలు నేర్పడం' కవిత్వమంటాడు. 'కలిసినది కుంచైనా/ కలిసినది హృదయ గతమై /అవగతమవ్వాలి / రంగులో గాఢత పాలో / ప్రతీకతో సరిపోలిక ఏ స్థాయో/ అంచనా కావాలి' అంటూ కవిత్వం ఎలా ఉండాలో చెపుతాడు. 'నీటి గుసగుసలన్నీ / ప్రతిధ్వనించే / తుఫాను స్వరంలా/ .... / వెదురు వనంలో / వేణుస్వరంలా / మారిన చిరుగాలిలా / లోగొంతుకన/ తీవ్ర ధ్వనిని/ నిక్షేపిస్తాడు కవి' అంటూ కవి ఏ విధంగా ధ్వనిస్తాడో చెపుతాడు.

కవిత్వం సమాజానికి దర్పణంగా నిలుస్తుంది. సమాజంలో జరిగే సంతోషాలను, దు:ఖాలను కవి తన కవిత్వంలో ఇముడ్చుకుంటాడు. చిత్రకారునిలా కాక సమాజ చోదక శక్తిగా మారతాడు. సమాజం ఎలా ఉండాలో శాసనం చేసే అనధికార శాసనకర్తలుగా కవులుంటారని షెల్లీ ఏనాడో పేర్కొన్నాడు. వెంకటకృష్ణ కూడా ఇందుకు మినహాయింపుకాదు. సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న హిందూ, ముస్లిం మతోన్మాదాన్ని, ప్రేమోన్మాదాన్ని, ఉగ్రవాదాన్ని తన కవిత్వంలో వ్యక్తీకరించకుండా ఆగలేకపోయాడు.

'ఆపరేషన్ గుర్రపుడెక్క' కవితలో ప్రేమోన్మాదుల చర్యల్ని నిరసిస్తాడు– 'అభద్రతా అలలురేపుతూ/ కన్నెకలల కాసారంలో / కలల్లో అలజడి రేపుతూ / ప్రేమ వేధింపులు గుర్రపుడెక్క' అంటాడు.

"గుజరాత్‌లో తీరందాటిన / కారు కాషాయమేఘం/ ఒరిస్సాలో మోహరించింది / దక్షిణాదిన దాపురించుకున్న దారుణాలకు/ ముందస్తు సూచనలా/ కమలం వికసిస్తున్నది/ హిందూ తీవ్రవాదం మోడీ ఆధ్వర్యంలో గుజరాత్ గాయ మైంది". అది ఒరిస్సాలో క్రిస్టియన్ మైనార్టీలపై దాడి చేసింది. ఆంధ్రావనిలో మదనపల్లెలో కూడా అది తన విశ్వరూపాన్ని చూపింది. హిందూత్వవాదుల కాషాయ ఉగ్రవాదం దక్షిణాదిలోనూ ముఖ్యంగా కేరళలో పొంచుకొని ఉంది.

'నేనూ నువ్వు – ఒక ఆకు పచ్చని స్వరం' కవితలో ముస్లిం ఉగ్రవాదం చేస్తున్న విధ్వంసంపై తన వ్యతిరేకతను ఇలా వ్యక్తీకరిస్తాడు. ఇవే చరణాలు విప్లవం పేరుతో అరాచకాలు సాగించే విప్లవపార్టీలకూ వర్తిస్తాయి.

'రాజ్యం మీద ప్రతీకారంతో / సామరస్యాన్ని పిపీలికం చేసి కబళిస్తూ /

## కత్తుల వంతెనపై యుద్ధం సాగిస్తున్న మనిషి

అలవోకగా తను రాసిన కవిత్వాన్ని ఆశువుగా మననం చేసుకుంటూ అందరి ఎదుట ఆలపించే గొంతుక 'చం'.

'చం' గంభీర కంఠం నుండి 2008లో వెలువడిన కవితల సంపుటి 'ఒక కత్తుల వంతెన' 'చం' అనంతపురంలో గార్లదిన్నెలోని ఉన్నత పాఠశాలలో గణిత ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ గత ఇరవైఏళ్లుగా తన సాహిత్యపిపాసతో కవిగా, సాహితీకార్యకర్తగా చాటుకుంటూ వస్తున్నాడు. 'చం' కలల నుంచి చిన్న పిల్లల కోసం 'బుజ్జోనికల' కూడా వచ్చింది. చంద్రశేఖర శాస్త్రి తన కలం పేరును 'చం' గా చేసుకొని లోకానికి పరిచయమయ్యాడు.

'చం' కవిత్వంలో వర్తమాన దృశ్యాలు అక్షరాల పందిరిలా అల్లుకుని చిక్కనైన పాటలా గొంతెత్తి, యుద్ధ గీతాన్ని ఆలపిస్తాయి.

ఈ కవితా సంకలనంలో ఐదు కవితలు ప్రపంచీకరణపై, మరో నాలుగు కవితలు కవిత్వంపై, గద్దర్, శ్రీశ్రీ, మదర్‌థెరిస్సాలపై కవితలు, రైతులపై మూడు కవితలు వున్నాయి. దళితస్వరం, స్త్రీవాదస్వరం, బాల్యం, పేదరికం, ఉగ్రవాదం, ఫ్యాక్షన్, కరువు, శ్రమజీవి, అవినీతి, రాజకీయం మొదలైన సామాజిక అంశాలను తన కవితా వస్తువులుగా తీసుకున్నాడు.

సామాజిక సంఘర్షణ జరుగుతున్న సందర్భాలలో కవి నిశ్శబ్ధంగా కూర్చొలేడు. బరిలో ఏదో ఒకవైపు నిలబడి తన అస్థిత్వాన్ని తెలియజేయడమే

గాక సమాజగమనాన్ని నిర్దేశిస్తాడు. విద్యుత్ పోరాటం జరిగినపుడు ముగ్గురు కార్మికులను బషీర్‌బాగ్‌లో కాల్చివేశారు. అప్పుడు 'విద్యుత్తీగల ఉరితాడు' కవిత రాశారు. మాలమాదిగల మధ్య వర్గీకరణ చిచ్చు వచ్చింది. ఆ సందర్భంలో 'గబ్బిలంపాట' రాశారు. ఇలా ఈ కవితలన్నీ ఎక్కడ్నుంచీ ఊహాలోకంలో నుంచి వూడి పడినవికావు. ఎంతో తనలోతాను ఘర్షణపడ్డాక, వాటిని చెప్పాలని తపనపడ్డాక ఎంతో చైతన్యయుతంగా కవిత్వాన్ని రాసి ప్రచురించాడు.

ప్రపంచీకరణ బహుముఖాలను, భారతదేశం అప్పుల ఊబిలో పడిపోయిన వైనాన్ని ఆయన కవిత్వంలో చూస్తాం. ప్రపంచీకరణ పడగనీడను, బహుళ జాతి సంస్థలు ఉక్కు కౌగిళ్ళను అర్థం చేసుకున్నాడు 'చం'. ప్రపంచీకరణ అంటే పెట్టుబడుల ప్రవాహంతో పాటు అందుకు అనుగుణంగా స్వదేశీ చట్టాల సరళీకరణ. ప్రపంచీకరణను 'పడమటిగాలి' గా కవిత్వీకరించాం. అందుకే 'చం' తన 'ఎలా?' కవితలో

**'వేయి పడగల బహుళజాతి సర్పం / బుసలు నింపుకున్న**
**అప్పులతూట్లు వేణువు పాడేది / ప్రియదర్శిని రాగమే.**
**ఈ మట్టిలో మొలుస్తున్నది / విదేశీ విషబీజాలే "**

అప్పుల ఊబిలో కూరుకుపోయిన మనదేశం తన 'అప్పుల దాస్యం' నుంచి బయటపడాలంటే ఇతర దేశాలు మనదేశంపై ఆంక్షలు వేయాలంటాడు. ఆ ఆంక్షలు సాంద్రపరిణామాలలోంచి, ఒక ఒరిపిడిలోంచి వజ్రం మెరిసినట్లు, ఆకాంక్షలు నందివర్ధనుల్లా తీగలు తీగలు సాగుతాయంటాడు.
దీని కోసం

**'బుద్ధుడు మరీ మరీ నవ్వాలి**
**నాదేశానికి మరిన్ని ఆంక్షలు కావాలి**
**శత్రుశిబిరంలో గుబులు రేగాలి**
**శత్రువు సద్దుమణగాలి**
**స్వశక్తి పెల్లుబికాలి**
**స్వదేశీ చేతల రూపుదాల్చాలి '**

అంటూ ఆంక్షల పందిరిని నిర్మిస్తే దేశం ఎదుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు 'చం'.

## జీవన ప్రవాహాన్ని దృశ్యీకరించిన కవిత్వం

**ప్రాణవాయువుగా నిన్ను శ్వాసలో చేర్చుకొని**
**చీకటిబాకుల గోడల్ని ధూళికణాల్లో ఊదేసి**
**ఆనందాల పూలు నీ పాదాలపై రాలుస్తాను**

అంటూ కవిత్వంతో కరచాలనం చేసిన సడ్లపల్లె చిదంబరరెడ్డి కవిత్వంపై తనకున్న గాఢతను చాలా హృద్యంగా కవిత్వీకరించాడు తన దృశ్యప్రవాహం కవితలో.

కవిత్వాన్ని రాయాలంటే సమాజం పట్ల కవికి ఆర్తి ఉండాలి. ప్రజల సంవేదనల్ని తన అక్షరాల్లోకి పొదిగించాలి. కవికి సమాజబాధలపట్ల, మనుషుల పట్ల అపారమైన సహానుభూతి ఉండాలి. కరుణ,దయ, ఆవేశం కలిగిన కవి ప్రజల వైపు నిలబడి అక్షరాల్ని ఆయుధాలుగా మారుస్తాడు లేదా కరుణ రసప్లావితం చేసి పాఠకుని హృదయాలలో భావప్రకంపనలు సృష్టిస్తాడు. అందుకే సడ్లపల్లె 'నీవు కవివా?' అని ప్రశ్నించి, అయితే మంచిదని ఆనందం వ్యక్తం చేస్తూ కవిగా ఏం చేయాలో సూచిస్తున్నాడు.

**'ఆగిపోయిన జీవితాల్ని**
**కాలిపోయిన కలల తోటల్ని**
**తెగిన నరనరం మీటే విషాదాల అలజడుల్ని**
**డప్పుల మోతల శబ్ధాలై**
**కదిలే పదచిత్రాలై చూపించు.**

**నీవప్పుడు నీ కవివవుతావ్**
**నిన్నక్షరాలు కొలుస్తాయ్**
**నీవు నీవుగా నిలుస్తావ్.**

ప్రతి మనిషికి ఒక ప్రాపంచిక దృక్పథముంటుంది. ఈ దృక్పథమే అతన్ని నడిపిస్తూ ఉంటుంది. ఈ దృక్పథం భౌతికవాదంతోనూ, భావవాదంతోనూ లేదా రెండూ కలగలసి గాని ఉంటుంది. కవులు ఇందుకు అతీతులేంకాదు. వీరు భావవాదులైతే ఆధ్యాత్మిక భావాల్ని తమ కవిత్వంలో పరుస్తారు. అదే భౌతికవాదులైతే సమాజగమనానికి చైతన్యదీప్తులై తమ కవిత్వం నిండా అక్షరాల వెలుగుల్ని నింపుతారు. ఒక్కోసారి మనసు వశం తప్పినపుడు శ్రీశ్రీలాగా తన 'సదస్సంశయం'లో ఈ సృష్టికి మూలం ఏదో వుందని అవ్యక్తానువ్యక్తంగా తర్కిస్తాడు.

సడ్లపల్లి పూర్తిగా భౌతికవాది. ఆయన భావాలు నాస్తిక భావాలు. అయినప్పటికీ ఆయన భావాల్లో ఏర్పడిన సందిగ్ధత తన కవిత్వంలో ప్రస్ఫుటించిందిలా...

**'వాదాల నినాదాలు తత్త్వాలు**
**సిద్ధాంతాల రాద్ధాంతాలు కలగలసి**
**చెవుల్నిండా హెూరెత్తిన శబ్ధాలై**
**నీ మస్తిష్కంలో చొరబడతాయ్**
**ఆ శబ్ధాలను వింగడించి వినే శక్తి**
**ఈది గట్టెక్కే యుక్తి**
**ప్రాణదాత ఇవ్వనే లేదని**
**నీలో నీవే కుమిలి కుమిలిపోతావ్ "**

వాస్తవానికి సిద్ధాంతం మనిషిని మనిషిగా నిలబెడుతుంది. ఏ సిద్ధాంతం లేనివానికి చుక్కానిలేని నావలాగా దారీతెన్నూలేని గాలి ఎటువీస్తే అటు వెళ్లిపోతాడు.

సమాజం నిత్యచలనశీలమైనది, అది సంఘర్షణతోనే ముందుకు పోతూ వుంటుంది. ఈ సంఘర్షణలో కొద్దిమంది పాత్రధారులవుతారు, కొద్దిమంది ప్రేక్షకపాత్ర వహిస్తారు. వీళ్ళు సమాజంలో కోకొల్లలు. వీళ్ళకు 'తెల్లవారిందా, పొద్దు గూకిందా' అంతే. తనకేమీ కాదంటే ప్రపంచం బాగున్నట్లుగా భావిస్తారు. సాయంత్రానికి టి.వి. చూసి దేశం చెడిపోయింది, మనమేం చేయలేం అంటూ రాగాలు తీసి నిదురపోతారు.

# వసంత గీతాలాపన

తిరుపతి వెంకటకవులు చెప్పినట్లు కవికి సామాజిక జీవితం బలంగా ఉంటే కవిత్వం మరింత శక్తివంతంగా అభివ్యక్తమవుతుంది. కవిత్వానికి కులం లేదు, మతం లేదు. ఉమాదేవికి సమాజం పట్ల ఎంతో ప్రేమ ఉంది. సమాజంలో ఉన్న పేదరికం తొలగిపోవాలని సమాజం పచ్చగా, నిండుగా ఉండాలని ఆశిస్తోంది. అందువలన ఆమె కవిత్వంలో అనేక సామాజికాంశాలు కనిపిస్తాయి.

కవితా పిట్టలులో బాల కార్మికులుగా మగ్గిపోతున్న బాల్యం గురించి, ఇళ్ల కాపలాదారుల గురించి, కరువుతో వలసపోతున్న జనాల గురించి, పురుషాధిక్య సమాజంలో మహిళలు పడుతున్న పాట్లపై, వృద్ధాప్యం, ఉగ్రవాదం ఇలా మన సమాజంలో మనల్ని కలచివేసే అనేక అంశాలు ఆమె తన కవిత్వంలోకి వచ్చి చేరాయి. కేవలం కవిత్వం రాయడమే కాకుండా ఈ సమాజానికి తన వంతు సాయంగా జాయినింగ్ హాండ్స్ పేరుతో అనేక సామాజిక సేవా కార్యక్ర మాలు చేపడుతూ ఉంది. వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలైనా ప్రవృత్తిరీత్యా కవిత్వాన్ని రాస్తోంది. ఏదో తెలియని ఆవేశం కలిగినప్పుడో, బాధ కలిగినప్పుడో దాన్ని అభివ్యక్తికరించడానికి కవిత్వాన్ని సాధనంగా చేసుకుంది.

సాహిత్యవేత్తలను చూసినప్పుడు వారి నుంచి స్ఫూర్తి పొంది వారిపై కవిత్వాన్ని కూడా రాసింది. జీవితంలోని ఆర్ద్రతను అందిపుచ్చుకోవడమే కవిత్వ రహస్యం అంటాడు నందిని సిద్దారెడ్డి. ఈ ఆర్ద్రతా గుణం కలిగిన ఉమాదేవి కలం నుంచి జాలువారిన కవిత్వమే ఈ కవితాపిట్టలు. ఆమె తన అంతరంగాన్ని ఆవిష్కరించడానికి, తాను చెప్పదలచుకున్న భావాన్ని సూటిగా నిక్కచ్చిగా ప్రతీకలతో

ఉపమానంతో పాఠకుని హృదయంలోకి చొచ్చుకొనే విధంగా తన కవిత్వాన్ని ఆవిష్కరించింది. కవిత్వం మనిషి అంతరంగ ఆకాశాన్ని ఆవిష్కరించే అద్భుత ప్రయోగశాల అనంటాడు ఎక్కలూరి శ్రీరాములు. దీన్ని వాస్తవం చేస్తూ ఉమాదేవి తన కవిత్వాన్ని సమాజం ముందుంచబోతోంది.

'చెట్టు నా ఆదర్శం' అని కవి ఇస్మాయిల్ అన్నాడు. అదే బాటలో ఉమాదేవి కూడా చెట్టును ఆదర్శంగా తీసుకుంది. చెట్టు జనకోటికి ప్రాణధారగా ఉంది. చెట్టును నరికేసినా, దాని కొమ్మలను కొట్టివేసినా తిరిగి చిగురులు వేసి మళ్లీ ప్రపంచానికి ప్రాణవాయువు నందిస్తుంది. చెట్లలాగే మనిషి కూడా ఎదురుదెబ్బలు తిన్నా జీవితంలో ఆశ కోల్పోకుండా నిరాశను స్వాగతించకుండా ముందుకు సాగాలి. అలాంటి లక్షణాలను తన మది నిండా నింపుకొని జీవితాన్ని సాగిస్తున్న ఉమాదేవి తన అంతరంగాన్ని తన జీవిత లక్ష్యాన్ని పై కవితా చరణాల్లో వ్యక్తీకరిస్తూ ఇలా చెపుతుంది. 'అసూయాద్వేషాల గ్రీష్మ తాపాలు మనసు నుదుటిని ముచ్చెమలు పట్టిస్తున్నా సహనమనే శరదృతువును లోలోకి నిలువెల్లా ఆహ్వానిస్తూ చల్లని వెన్నెల దారుల వెంట అడుగేయాలని పరితపిస్తున్నా !'

తప్పులెన్ను వారు తండోపతండబు అంటూ వేమన తన తప్పుల్ని పట్టించుకోకుండా ఇతరుల తప్పులను విమర్శించే వారిని గమనించి ఈ పద్యాన్ని చెప్పాడు. బుద్ధి చెప్పువాడు గుద్దితేనేమయా అని కూడా ఆయన చెప్పారు. సాధారణంగా ప్రతి వ్యక్తి ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఇతరులు విమర్శ చేసినప్పుడు తన్ను తాను పరిశీలించుకొని తప్పులుంటే మార్చుకోవాలి. కొందరు విమర్శలను పట్టించుకోకుండా తమ తప్పులను అలాగే కొనసాగిస్తారు. ఉమాదేవి అలా కాదు. ఎవరైనా విమర్శిస్తే తన తప్పును చూసుకొని సరిదిద్దుకుంటుంది. అదే కువిమర్శలు ఎదురైతే వాటిని ఎదుర్కొంటుంది. దాన్ని ' నా కొక విమర్శచాలు' అనే కవితలో 'నాపై చేనుకులెంత విజృంభిస్తే లోన వాక్యాల గాఢత త్రాచుల్లా బుసకొడుతూ తెగిడే నోళ్లను మూయిస్తాయి' అని ఘాటుగా సమాధానం ఇచ్చింది.

మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నా, పురుషాధిక్య సమాజం కారణంగా ఆమె దు:ఖ సముద్రాలను ఈదుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. 'మహిళా' అనే కవితలో.

'ఎన్ని తరాలు గడుస్తున్నా, నీ బతుకు ప్రయాణంలో అన్ని మజిలీలే, గమ్యం లేదు' అంటూ బరువు బాధ్యతల సంకెళ్లలో బంధీయైన బంధం గురించి చెప్పింది. ఒక మహాశ్వేతాదేవి లాగా మేధాపట్కర్ లాగా, ఇందిరాగాంధీ లాగా,

# ఆధునిక భావాలు వెల్లివిరుస్తున్న కథాసంపుటి కోయిలచెట్టు

ప్రగతిగారు కవిత్వ సమ్మేళనంలో పాల్గొనటం ద్వారా సాహితీ ప్రవంతిలోకి ప్రవేశించారు. దాదాపు పదేళ్ళయింది. సాధారణంగా కవి కథకుడు అవుతారంటారు. అలాగే మెల్లగా ఆమె కథన రంగంలోకి ప్రవేశించి కథలురాస్తూ ఉండేది. బహశా 2017లో విరివిగా కథలు రాసింది. ఆ కథలను కోయిలచెట్టు పేరుతో నేడు ఒక కథల సంపుటిని కళాత్మకంగా మనముందు ఆవిష్కరించారు.

రాయలసీమలో మహిళా రచయిత్రులు తక్కువగానే ఉన్నారు. కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలల్లో చాలా తక్కువగా ఉన్నారు. కాకపోతే మన అనంతపురం జిల్లాలోనే ఎక్కువ. నిర్మలారాణి, శశికళ, షహనాజ్, జయలక్ష్మిరాజు, దేవకి, దీవెన, బాలభారతి మొదలగువారు కథలు రాస్తూ ఉన్నారు. ఇప్పుడు ప్రగతి కొత్తవారికి ఆదర్శప్రాయంగా నిలుస్తూ మహిళలు సాహిత్యరంగంలోకి రావటానికి ఒక దారి దీపాన్ని చూపుతున్నారు.

ప్రగతి మార్క్సిస్టు భావాజాలాన్ని అర్థంచేసుకున్న రచయిత్రి. అందు వల్ల సమాజంలో జరుగుతున్న సంఘటల్ని అందరూ చూసే దానికన్నా భిన్నంగా ఆలోచించి పాఠకునిలో ఆ సంఘటనలపట్ల రావాల్సిన ఆధునిక భావాలను తన కథల ద్వారా చెప్పినారు.

కోయిలచెట్టు కథాసంపుటిలో 18 కథలున్నాయి. ఈ కథల్లో మహిళల

ఒంటరి బ్రతుకు పోరాటం కథావస్తువుగా మూడు కథలున్నాయి. విద్యారంగంపై ఐదు కథలు, పర్యావరణంపై రెండు, మహిళా సమస్యలపై నాలుగు కథలు, మానవసంబంధాలపై ఐదు కథలు ఉన్నాయి. ఇవి ఎక్కువభాగం స్త్రీల చుట్టూ అల్లుకున్న కథలే. కథలన్నింటిలోనూ కవిత్వం జాలువారుతోంది. తెలుగుతనం ఉట్టిపడుతూ కథలు పాఠకుని ముందుకు నడిపిస్తాయి.

పేద వర్గాల్లోని మహిళలు ఇటీవలికాలంలో తమ భర్తల దుర్వ్యసనాలవల్ల నిత్యం హింసకు గురవుతూ, అవమానాలపాలవుతున్నారు. ప్రభుత్వ మద్యం విధానంవల్ల వీరి కొంపలు గుల్లవుతున్నాయి. మహిళలు భర్తతో విడిపోయి ఒంటరిగా బతుకుతున్నారు. ఒంటరిగా బతికే మహిళల్ని సైతం వారిమానాన వారిని బతకనీయక సూటిపోటి మాటలతో సమాజం వారిని వేధిస్తుంటూంది. ఇలాంటి సంఘటల్ని చూసి చలించిన రచయిత్రి వాటినుంచి పాఠకుని సంస్కారం పెంచేదిశగా కథలుగా చిత్రీకరించింది.

కలకానిది విలువైనది కథలో నరసమ్మకు టి.బి. జబ్బు ఉందని భర్త వదిలేసిపోతాడు. ఆమె విశాల డాక్టరు దగ్గర ఆయాగా చేరుతుంది. అప్పటికే పుట్టిన కొడుకును పెంచిపెద్దచేసి పెళ్ళికూడా చేస్తుంది. కొడుకు లారీడ్రైవర్గా పనిచేస్తూ ఒక ప్రమాదంలో మరణిస్తాడు. కాని కోడలు గర్భవతిగా ఉంటుంది. తనకు పట్టిన దుస్థితి కోడలుకు రాకూడదని ఆమెకు అబార్షన్ చేయించాలనుకుంటుంది. అదే కథలో సమాంతరంగా విశాల డాక్టరుకు దాదాపు అలాంటి సంఘటనలే జరిగి వుంటాయి. అందువల్ల నరసమ్మ నిర్ణయాన్ని డాక్టరు సమర్థిస్తుంది. ఇందులో ఒంటరి మహిళల ఆవేదన స్పష్టంగా కనిపిస్తుంది.

గుప్పెడు మల్లెలు కథలో మల్లెపూలు ఎంతో ఇష్టంగా భావించే మల్లిక తన భర్త చనిపోతే ఒంటరిగా అత్తతో కలిసి బతుకుతుంటుంది. కానీ ఒకసారి ఆమె బావ ఆమెపై అఘాయిత్యం చేయబోతాడు. తప్పించుకుంటుంది. కాని ఆమెపై అభాండాలు వేస్తారు. పుట్టింటికి పంపిస్తారు. పూలుకట్టే పనిలో, గార్మెంటు ఫ్యాక్టరీలో పనిచేస్తూ బతుకు వెళ్ళదీస్తుంది. తనకిష్టమైన మల్లెలు తన శవంపై పోయమని కోరుతూ చనిపోతుంది. ఈ కథలో కూడా విధవలు మల్లెలు పెట్టుకోవాలన్న చిన్న కోర్కెలు కూడా తీర్చుకోవడానికి ఆటంకమైన సమాజ రీతుల్ని చర్చిస్తుంది.

## ప్రగతిశీల వ్యక్తిత్వమున్న వేమన 'మన వేమన'

తినగ తినగ వేము తియ్యగనుండు అని వేమన చెప్పినట్లు 'ప్రజాకవి వేమన' గురించి యన్. గోపి రాసిన గ్రంథాన్ని చదువుతున్న కొద్ది ఆసక్తి పెరిగి ఇంకా తెలుసుకోవాలన్న తపన పెరిగిపోతుంది. వేమనపై యన్. గోపీ పరిశోధన అంత బాగా జరగడం వల్లనే పాఠకునికి అంత మక్కువ ఏర్పడుతుంది.

**'వేమన మన వేమన – ఘన వేమన**

**ఒకే ఒక్క వేమన / వేగుచుక్క లెక్కన'** అంటూ 2017 ఏప్రిల్‌లో అనంతపురంలో జరిగిన వేమన సాహిత్యసమాలోచన రాష్ట్ర సదస్సు సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ ఈ గ్రంథాన్ని పునర్ముద్రించింది.

వేమనపై గోపీ కూలంకషంగా అధ్యయనం చేసినారు. ఆయన తన మనసును అందులో అర్పించడంతో వేమనపై అన్ని పార్శ్వాలు, లోతైన సమాచారం వెలుగులోకి వచ్చాయి. ఈ గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదవాల్సిన అవసరముంది.

**'వానలో తడవనివారు, వేమన పద్యాలు తెలియని తెలుగు వారులేరు'** అన్నది ఒక నానుడి. వేమన పద్యాల గురించి అందరికీ తెలిసినా వేమన గురించి తెలిసింది చాలామందికి బహు తక్కువ.

వేమన గురించి మొట్టమొదట చెప్పిన వ్యక్తి ఫ్రెంచి మత గురువు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Visada**

* * *